మీ వార్త మాకు పంపండి: 92949 92992

13.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 87

TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ www.telanganacapitalnews.com

పేజీలు 05



## ప్రభుత్వాలు మారినా ఉపకార వెతలు తీరవా?

- పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి
- తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలి
- ఎస్ఎఫ్ఐ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్
- ఫీజులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి
- విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లిన జిల్లా కలెక్టరేట్

2

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల)

రాష్ట్రంలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్, మల్లారపు ప్రశాంత్ అన్నారు. రాష్ట్రంలో ఉపకార వేతనాలు విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంద అనిల్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లడతూ గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయి. కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019-20 - 800 కోట్లు, 2020-21 - 2356 కోట్లు, 2021-22 - 2100.43 కోట్లు, 2022-23 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయన్నారు.

## ప్లాస్టిక్ బ్యాగులు వద్దు.. పేపర్ బ్యాగులు ముద్దు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** పేపర్ సంచుల దినోత్సవం సందర్భంగా బెజ్జంకి కి చెందిన సీనియర్ పాత్రికేయులు, ఫ్రీ లాన్స్ జర్నలిస్టు శేషం వెంకట రమణా చార్యులు పేపర్ సంచులను వాడీ, ప్లాస్టిక్ సంచులను వీడి, రేపటి తరానికి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందిద్దాం అని పిలుపును ఇచ్చారు. ఇంకా ఆయన మాటలనే ఇలా అన్నారు. ప్లాస్టిక్ బ్యాగులు వద్దు.. పేపర్ బ్యాగులే ముద్దు.. అవును ఈ విషయం మనం పదే పదే వల్లెవేస్తున్నాం.. అయినా ప్లాస్టిక్ వాడకాన్ని మనం విడువలేక పోతున్నాం. ప్లాస్టిక్ వల్ల మనకు ముప్పు.. అంతేకాదు ప్రపంచాన్ని ముంచేసే జలప్రళయం కూడా రానుంది. అవును ఇది నిజం.. నిజం.. తస్మాత్ జాగ్రత్త...... ప్లాస్టిక్ బ్యాగ్ భూమిలో కరిగి పోవటానికి వెయ్యి సంవత్సరాలు పడుతుంది. రోజూ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ సీసాలను భూమిపై పడవేస్తున్నాం. ఇవి సముద్ర గర్భంలోకి చేరుతున్నాయి. ప్లాస్టిక్ సంచులు, బ్యాగులను రీసైక్లింగ్ చేసే వ్యవస్థ సరిగా అమలు కావడంలేదు. వివిధ దేశాలు తమ దేశంలోని చెత్తను, డ్రైనేజీ మురికి కాలువల నీటిని, పరిశ్రమల వ్యర్థాలనూ రహస్యంగా స్వచ్ఛమైన సముద్రంలోనే వేస్తున్నారు. అందుకే సైలెంట్ గా సముద్ర మట్టాలు పెరుగు తున్నాయి. మానవాళి చేసే తప్పులకు జలం ప్రళయంగా మారి మననే కబళిస్తున్నది.. సో ప్రజలారా తస్మాత్ జాగ్రత్త. భూమిలో త్వరగా కలిసి పోయే పేపర్ బ్యాగులనే వాడుదాం. పర్యావరణాన్ని కాపాడు కుందాం. మనం నాలుగు కాలాల పాటు ఆరోగ్యంగా ఉందాం.

## ఇద్దరే కాదు.. ఇంకెందరో..?




- కార్యదర్శులు, మండల అధికారుల తీరుపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక నిఘా
- గ్రామాల్లో విచ్చలవిడిగా పర్మిషన్లు
- ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని వైనం
- కార్యదర్శుల తీరుతో తలలు పట్టుకుంటున్న ప్రజలు
- కార్యదర్శులకు అండగా మండల అధికారులు..!
- నేడో, రేపో మరికొందరి సస్పెండ్..?

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు)

ఇద్దరే కాదు ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా పరిమిషన్లు ఇస్తూ కాసుల కక్కుర్తి కోసం ఇంకా ఎందరో కార్యదర్శులు ఉన్నారని ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల సస్పెండ్తో గ్రామాలలో కార్యదర్శుల తీరుపై జనాలు కోడై కూస్తున్నారు. అవసరాన్ని బట్టి పర్మిషన్లకు డబ్బులు తీసుకుంటూ ఎవరేం చేస్తారులే అన్నట్లుగా చట్టాలు మాకు చుట్టాలే అని వ్యవహరిస్తున్న తీరు గ్రామ ప్రజలను విస్మయానికి గురి చేస్తున్నాయి. మండలంలో పెద్ద గ్రామపంచాయతీలే టార్గెట్ చేస్తూ కొంతమంది జిల్లా అధికారులతో పైరోవీలు చేసుకుని మరి ఇట్టి గ్రామాలలో పోస్టింగ్ వేసుకోవడం, తదుపరి ఆ అధికారుల చేతులు తడపడం కార్యదర్శులకు షర మాములుగానే మారాయి.

**గ్రామాల్లో ఇష్టానుసార పర్మిషన్లు**

ఇల్లు కట్టుకోవాలని మధ్యతరగతి కుటుంబాన్ని కలలను,అవసరాలను మండలంలో కొందరు కార్యదర్శులు ఆసరాగా తీసుకొని ఇష్టానుసారంగా కాసులకు కక్కుర్తి పడి పర్మిషన్లు ఇస్తూ గ్రామ పంచాయతీలకు వచ్చే పన్నులను ఎగబడుతున్నారని గతంలో కొంతమంది డిపిఓ కు ఫిర్యాదు చేశారు. అప్పటి డిపిఓ మండల అధికారులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఇక్కడికి కార్యదర్శులు మాత్రం పెడచెవిన పెట్టలేదు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో మనల్ని అడిగేవారు ఎవరున్నారని సందట్లో సడే మియా అన్నట్లుగా రోజు సమయానికి పంచాయతీ కార్యాలయాలకు రాకుండా వచ్చామా.. వెళ్ళామా.. అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు. కొన్ని గ్రామాలలో అండర్ గ్రౌండ్ పర్మిషన్ లేకుంన్న కాసులకు ఆశపడి మండల అధికారులను మేనేజ్ చేస్తూ పరిమిషన్లు ఇచ్చిన దాఖలాలు కూడా ఉన్నాయి. గోపాల్ రావు పేట గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన పాషా తీరును చూసి జనరల్ బాడీ మీటింగ్ లో ఈ గ్రామ సర్పంచ్ గ్రామంలో ఇష్టానుసారంగా పరిమిషన్లు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి స్వస్తి పలుకుతున్నారని ఏకంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముందే కుండబద్దలు

- మిగతా 2లో..

# ప్రభుత్వాలు మారినా ఉపకార వేతలు తీరవా..?

- పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి
- తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి
- ఎస్ఎఫ్ఐ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి ప్రశాంత్
- ఫీజులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి
- విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లిన కలెక్టరేట్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** రాష్ట్రంలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్, మల్లారపు ప్రశాంత్ అన్నారు. రాష్ట్రంలో ఉపకార వేతనాలు విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంద అనిల్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లడతూ గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయి.కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019-20 - 800 కోట్లు, 2020-21 -2356 కోట్లు, 2021-22 - 2100.43 కోట్లు, 2022-23 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయన్నారు. ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా బి.సి. విద్యార్థులకు ఎక్కువ ఫీజులు బకాయిలు ఉన్న పరిస్థితి ఉంది.డబ్బులు చెల్లించలేని విద్యార్థులు సర్టిఫికెట్స్ కళశాలలో వదిలేసి చదువులకు స్వస్తి చెప్పి ప్రైవేట్ ఉద్యోగాల వైపు వెళ్తున్నారు .అందుకే తక్షణమే ముఖ్యమంత్రి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్, కుర్ర రాకేష్, సహాయ కార్యదర్శి గుండెల్లి కళ్యాణ్, నాయకులు అభిషేక్,సాత్విక్ , శ్రీకాంత్, అనిల్, నందు, అనుష రమ్య, మానుష తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరే కాదు.. ఇంకెందరో..?

మొదటిపేజీ తరువాయి..

కొట్టారు అంటే ఆ కార్యదర్శి వ్యవహార శైలి ఏ విధంగా ఉన్నదో గ్రామస్తులు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

**కార్యదర్శులకు అండగా మండల అధికారులు..?**

కొద్ది నెలల నుండి గ్రామాలలో ఉన్న కార్యదర్శుల తీరుపై అప్పట్లో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఇక్కడి కార్యదర్శులకు కనీసం నోటీసులు జారీ చేయకుండా మండల అధికారులు వారికి వంత పాడుతున్నారనే వాదనలు అప్పటినుండి వినిపిస్తున్నాయి. దీనిపై లేడీ జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి ప్రత్యేక నిఘా పెట్టడంతో ఫలితం ఇద్దరు కార్యదర్శుల సస్పెండ్... ఇద్దరే కాదు ఇంకా ఎందరో కార్యదర్శిలు ఉన్నారని గ్రామ ప్రజలు నెత్తినోరు కొట్టుకుంటున్నారు. గ్రామాల్లో వెంచర్లు ఏర్పాటైన వాటిపై ప్రత్యేక దృష్టి సారించకుండా ప్రభుత్వానికి రావాల్సిన లక్షల ఆదాయ పనులు పక్కదారి పట్టిస్తున్నారని గతంలో పత్రికల్లో పలు కథనాలు ప్రచురించిన ఆ వెంచర్లలో హద్దు రాళ్ళను తీసివేసి చేతులు దులుపుకున్నారే తప్ప మరి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారులు వెంచర్ యజమానులతో చేతులు కలిపారని వాదనలు వినిపిస్తున్నాయి.దీనిపై దృష్టి సారించిన జిల్లా యంత్రాంగం గ్రామపంచాయతీ కార్యదర్శులు నుంచి మండల అధికారుల వరకు నిఘా పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఇద్దరు కార్యదర్శుల సస్పెండ్ తో మిగిలిన కార్యదర్శులు గ్రామాలలోని రిజిస్టర్లను తారుమారు చేస్తున్నట్లు సమాచారం. ఇంతటి తతంగం చూస్తుంటే కొద్ది రోజుల్లో ఎవరిపై వేటు పడునో అనే రకంగా ఉన్నదని కనిపిస్తుంది గ్రామాలలో కార్యదర్శులు చేసిన తీరు చూసి.ఆ గ్రామ ప్రజలుమండలంలో నీ పలు గ్రామాల కార్యదర్శుల తీరుతో సరిగ్గా పనిచేసే కార్యదర్శులకు కూడా చెడ్డ పేరు వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.






## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న నాగరిగారి ప్రీతం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి నాయకులు హైదరాబాద్ తరలివెళ్లారు. ఈ కార్యక్రమంనకు రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాలుక సత్యం, మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని 13 మండలాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు తరలి వెళ్లారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా బెజ్జంకి మండలంలోని గుండారం పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన దేవులపల్లి గిరిబాబు, చౌడారం తిరుపతి లను ఘనంగా శుక్రవారం సన్మానించి వీడ్కోలు పలికినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామంచ రవీందర్ మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు నిబద్ధతతో విద్యార్థుల శ్రేయస్సు కొరకు ఎనలేని కృషి చేశారని, సమయపాలన పాటించి, మంచి విద్యా బోధనను అందించారని వారిని కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థిని, విద్యార్థులు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామంచ రవీందర్, ఉపాధ్యాయులు ఉండ్రాళ్ళ తిరుపతి పలువురు విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హత్య కేసు నిందితునికి జీవిత ఖైదు

**సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** హత్య కేసులో నిందుతునికి జీవిత ఖైదు, 2వేల రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన ఇలవేణి స్వప్నకి తన మరిది అయిన నవీన్ ల మధ్య తరచు గొడవలు జరుగుతుండేవని ఈ క్రమంలో 2020 సంవత్సరం సెప్టెంబర్ 07 వ తేదీన స్వప్న మరియు నవీన్ ల మధ్య గొడవ జరుగగా సప్న తండ్రి గీస రాములు గొడవను ఆపే ప్రయత్నం చేయగా కోపోద్రిక్తుడైన నవీన్ రాములు తలపైన పారతో కొట్టాగా తీవ్రంగా గాయపడిన రాముల్ని వెంటనే దవాఖానికి తరలించగా మరునాడు చికిత్స పొందుతూ మరణించాడని ఈ ఘటనపై తంగళ్ళపల్లి పోలీసులు కేసు నమోదు చేసి నవీన్ ని రిమాండ్ కు తరలించారని తెలిపారు .అప్పటి సీ.ఐ సర్వర్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించాగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్లు నరేందర్, నవీన్ లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశపెట్టగా పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదు,రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు.

# చనిపోయిన జీవాలకు నష్టపరిహారం అందించాలి



**జీఎంపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్**

**తెలంగాణ, క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో 30 గొర్రెలు మృత్యువాత పడ్డాయని విషయం తెలుసుకుని శుక్రవారం రోజున గొర్రెలు,మేకల పెంపకదారుల సంఘం(జీఎంపీఎస్) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మైలారం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం సమయంలో గొర్ల కాపరే వృత్తిగా జీవిస్తున్నటువంటి మద్రి తిరుపతి గొర్లను మేతకు వదిలి మానేరు పరివాహక ప్రాంతంలో మేపుతుండగా ఒక్కసారిగా కుక్కల గుంపు గొర్రెల మందపై పడడంతో ఉక్కిరిబిక్కిరి అయిన గొర్రెలు 100 వరకు నీటి ప్రవాహంలోకి వెళ్లాయని వాటికి బయటకు వచ్చే అవకాశం లేకపోవడం లోతైన నీటి ప్రవాహంలోకి వెళ్లడంతో గొర్ల కాపరి తిరుపతి చుట్టుపక్కల వారికి అరుపుల ద్వారా సమాచారం తెలపడంతో గమనించిన చేపలు పట్టే మత్స్యకారులు చుట్టుపక్కల వున్న యాదవ కులస్తులు కుక్కలను తరిమి నీట మునిగిన గొర్రెలను చేపలు పట్టే తెప్పల సహాయం తో 70 వరకు జీవాలను బయటకు లాక్కొని వచ్చారని తెలిపారు.ప్రభుత్వం తరఫున నష్టపరిహారం కింద సహాయం అందించాలని అలాగే గ్రామాల్లో కుక్కల బెడద లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ల బృందం డాక్టర్ కె డి,సాంబరావు ఆధ్వర్యంలో గాయపడిన జీవాలకు చికిత్సను అందించి గొర్ల కాపరులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం ( జీఎంపిఎస్) జిల్లా అధ్యక్షుడు పొనగాని మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు జీల ఎల్లయ్య యాదవ్ ,మండల అధ్యక్షుడు మీసం రాములు యాదవ్, దుడ్డు నాగరాజు యాదవ్, వెటర్నరీ అసిస్టెంట్ అభిషేక్ రెడ్డి, దేవయ్య, నాయకులు తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్,మద్రి తిరుపతి యాదవ్ ,మద్రి వెంకటమల్లు యాదవ్, పేరం ముత్తయ్య యాదవ్, మడికంటి అశోక్ యాదవ్, దుడ్డు రాజయ్య యాదవ్, దుడ్డు పరశురాములు యాదవ్, నూకల రవి, నూకల శీను యాదవ్ పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి దోస్తీ మీట్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ – 2024 జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను ఈ రోజు సిరిసిల్ల పట్టణ పరిధి లోని కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య ప్రారంభించారు. ఫైనల్ మ్యాచ్‌లకు ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరవుతారని ఆయన కార్యాలయ సిబ్బంది ప్రకటన విడుదల చేశారు.

## 25న కామధేనువు సూపర్ బజార్ కార్యవర్గ సభ్యుల ఎన్నిక

ఈనెల 25వ తేదీన ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర వినిమయ దారుల స్టోర్స్ లిమిటెడ్ కామదేను వు సూపర్ బజార్ కరీంనగర్ కార్యవర్గ సభ్యుల ఎన్నిక నిర్వహించనున్నట్లు డిప్యూటీ రిజిస్ట్రార్, ఎన్నికల అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లోని మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర దేవాలయం పక్కన ఉన్న కార్యాలయంలో ఈనెల 25వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. 20వ తేదీన నామినేషన్ల పరిశీలన అనంతరం నామినేషన్ల జాబితా విడుదల ఉంటుందని తెలిపారు. 21వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, అనంతరం తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఇదే రోజు అభ్యర్థుల ఎన్నికల చిహ్నాలను కేటాయిస్తామని చెప్పారు. ఈనెల 25న 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సంఘం కార్యాలయంలో ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.

# ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలి

**సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేటలోని సీ.హెచ్.సీని శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, లేబర్ రూం, ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, ప్రహరీ, జనరేటర్, డ్రైనేజీ పరిశీలించి, వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? ఇంకా కావాల్సిన వసతుల పై ఆరాతీశారు. ఆయా పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్, పోత్గల్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పీ.ఏ.సీ.ఎస్.లలో ఈ – పాస్ యంత్రాలను, నిల్వ ఉన్న యూరియా స్టాక్ ను పరిశీలించారు. ఎరువులు ఎంత ధరకు విక్రయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తగా స్టాక్ ఉండాలని ఆదేశించారు. పీ.ఏ.సీ.ఎస్. పరిశీలన అనంతరం కలెక్టర్ తన వాహనంలో వెళ్తుండగా ఒక పాపతో మహిళ వాహనానికి అడ్డుగా వచ్చారు. దీంతో కలెక్టర్ వాహనం నుంచి వెంటనే దిగి ఆమె వివరాలు అడిగారు.తన తన పాపకు తీవ్రమైన జ్వరం వచ్చిందని అలాగే ఫిట్స్ కూడా ఉన్నాయని సహాయం అందించాలని వేడుకోగా, స్పందించిన కలెక్టర్ వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోకి తరలించారు. అక్కడే కొద్ది సమయం ఉండి వైద్యులతో మాట్లాడారు. పాపకు మెరుగైన వైద్యం అందించాలని వారికి సూచించారు పాప జ్వరం, ఫిట్స్ తో బాధపడుతుందని వైద్యులు తెలిపారు. సకాలంలో కలెక్టర్ మానవతా దృక్పథంతో సకాలంలో స్పందించడంతో పాపకు ప్రాణ పాయం తప్పింది. ఈ పర్యటన లో డీ.సీ.హెచ్.ఎస్. మురళీధర్ రావు, డాక్టర్లు శ్రీనివాస్, సింధూజ, నర్సులు, సిబ్బంది,జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



- క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి
- సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** దోస్తీ మీట్–2024 మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లతో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన పోటీలకు ముఖ్య అతిదిగా హాజరై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించారు. మండల స్థాయిలో గెలుపొందిన 17 కబడ్డీ జట్లు,12 వాలీబాల్ జట్లు జిల్లా స్థాయిలో ఈ రోజు తలపడటం జరిగింది. కబడ్డీ ఫైనల్ మ్యాచ్ లో వేములవాడ రూరల్,వీర్నపల్లి జట్లు తలపడగా వేములవాడ రూరల్ టీమ్ ప్రథమ బహుమతి, వీర్నపల్లి టీమ్ ద్వితీయ స్థానంలో,రుద్రంగి జట్టు మూడవ స్థానంలో నిలిచారు. వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ లో వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట్ జట్లు తలపడగా ప్రథమ స్థానంలో రుద్రంగి, ద్వితీయ స్థానంలో ఎల్లారెడ్డిపేట్ బి టీం, తృతీయ స్థానంలో ఎల్లారెడ్డిపేట్ ఏ టీమ్ లు గెలుపొందాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, అదే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు,మాదకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి మండల స్థాయిలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ – 2024 లో భాగంగా కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించి మండల స్థాయిలో గెలుపొందిన జట్లకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్పూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా,ఆరోగ్యంగా దృఢంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు. ఎస్పీ గారి వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కిరణ్,మొగిలి,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి, రమేష్ , ఎస్.ఐలు సిబ్బంది ,వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఉన్నారు.

## ఈత మొక్కలు నాటిన అధికారులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామంలో శుక్రవారం ఎక్సైజ్ శాఖ మరియు ఎదురుగట్ల గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కల్లు మండవ సమీపంలో ఈత మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వన మహోత్సవం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలని ఈత మొక్కల యొక్క ప్రాముఖ్యత గురించి ఎక్సైజ్ శాఖ అధికారులు గౌడ కులస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు గౌడ కులస్తులు పాల్గొన్నారు.



# జగత్ కే నాథుడు జగన్నాథుడు..

### ఆ దేవుడే భక్తుల వద్దకు రావడం అంటే మహత్తర శక్తి ఉన్నట్టే..

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** సకల జగత్తుకే నాథుడు జగన్నాథ స్వామి అని, ఆ స్వామికి మనమందరం కుటుంబ సభ్యులమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని కళాభారతి ఎదుట ఏర్పాటు చేసిన బలబద్ర సుభద్ర సమేత జగన్నాథుడి సైకత శిల్పం వద్ద జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగన్నాథుడి వద్దకు మనం వెళ్లలేకపోయినా, ఆ స్వామి భక్తుల వద్దకు రావడం జిల్లా అదృష్టమని పేర్కొన్నారు. జూలై 15వ తేదీ న సోమవారం కరీంనగర్లో నిర్వహించనున్న జగన్నాథ రథయాత్రకు ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కరీంనగర్ కు జగన్నాథుడు రావడం అంటే గొప్ప మహా శక్తి దాగి ఉందని పేర్కొన్నాడు. జగన్నాథుని బోధనలను అనుసరిస్తూ ప్రజలంతా సన్మార్గంలో పయనించాలని సూచించారు. ఒరిస్సా లో ఉన్న పూరి జగన్నాథ్ కు గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. ఒక ఆదివాసీ అడవిలో పూరి జగన్నాథ్ కు నిత్యం పూజలు



అందించే వారిని పేర్కొన్నారు. ఒక రోజు అతనికి కల వచ్చిందని, దీంతో జగన్నాథునిఅడివి నుంచి తీసుకొచ్చి పూరీలో ప్రతిష్ఠించారని తెలిపారు. దేవుడు అందరికీ సమానమని ఆ స్వామి నిరూపించారని చెప్పారు. సాలె బేగం అనే ముస్లిం భక్తుడు ఉండేవారని, అతడికి జగన్నాథ స్వామి అంటే ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. సాలె బేగం ఆ స్వామి దర్శనం చేసుకునేందుకు ఎంత ప్రయత్నించినా అది సాధ్యం కాలేదని తెలిపారు. ఒకసారి స్వామివారి రథోత్సవం సందర్భంగా రథం ముందుకు వెళ్లలేక వెనక్కు వెళ్లిపోయిందని పేర్కొన్నారు. దీంతో సాలె భేగం స్వామి వారి దర్శనం చేసుకున్నాక రథం ముందు కదిలిందని తెలిపారు. జగన్నాథుడిపై అంత గొప్ప భక్తుడిగా మారిన ముస్లిం కులానికి చెందిన సాలే బేగం భక్తి భావం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాంటి భక్తి భావం ఉన్న వ్యక్తిని ఇంత వరకు మనం చూడలేదని తెలిపారు. అన్నీ ఉన్న దేవుడు జగన్నాథుడేనని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రథయాత్ర నిర్వాహకులు నరహరి ప్రభుజీ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన కరీంనగర్లో జరగనున్న జగన్నాథుడి రథోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. స్వామివారిని దర్శించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, రథయాత్ర కమిటీ సభ్యులు డాక్టర్ ఎల్ రాజా భాస్కర్ రెడ్డి, చైర్మన్ కన్న కృష్ణ, కో చైర్మన్లు తుమ్మల రమేష్ రెడ్డి, కోమల్ల రాజేందర్ రెడ్డి, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, స్వామివారి సైకత శిల్పి రూపకర్త శంకర్, ప్రజ్ఞాభారతి బాధ్యులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ అభివృద్ధి అధికారిగా విజయలక్ష్మీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి ఎస్సి అభివృద్ధి అధికారిగా ఎం.విజయ లక్ష్మీని నియమిస్తూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఉత్తర్వులు జారీ చేశారు. ఈడి ఎస్సీ కార్పొరేషన్ గా విధులు నిర్వహిస్తూ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ వినోద్ కుమార్ సొంత శాఖకు తిరిగి కేటాయించబడి జిల్లా నుండి రిలీవ్ అయ్యారని తెలుపుతూ జిల్లాలో ఎస్సీ శాఖ పరిపాలన సజావుగా జరిగేందుకు ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ ఎస్.సి.డి.డి రాజన్న సిరిసిల్ల విధులు నిర్వహిస్తున్న ఎం. విజయలక్ష్మిని తాత్కాలిక ప్రాతిపదికన జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు కేటాయిస్తున్నట్లు సందీప్ కుమార్ ఝ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన సత్యం

**తెలంగాణ క్యాపిటల్, కోనరావుపేట:** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నగరి గారి ప్రీతం గారిని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాలుక సత్యం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. సత్యం వెంట కొనరావుపేట మండల్ వెంకట్రావు పేట గ్రామ యూత్ అధ్యక్షులు నాలుక వేణు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిక్కల విద్యాసాగర్, నాలుక నవీన్ కుమార్,నాలుక ప్రశాంత్ లు పాల్గొని చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు

## గ్రామంలోని సమస్యలను పరిష్కరించండి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పలు సమస్యలపై ఎంపీడీవో సత్తయ్య కు ఎల్లారెడ్డిపేట గ్రామ యువకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కిషన్ దాస్ పేట అంగడి బజార్, ప్రైమరీ స్కూల్,హై స్కూల్, మిషన్ భగీరథ నీళ్లు, వీధి దీపాలు లేకపోవడంతో గ్రామ యువకులు ఎంపిడివో కు వినతిపత్రం అందజేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఎడ్ల సందీప్, చందనం శివ రామకృష్ణ, లింగాల నిలేశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




# వేములవాడ పోలీస్ స్టేషన్ తనిఖీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ శుక్రవారం జిల్లా ఎస్.పి అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేశారు.పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి



చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24-7 గస్తీ నిర్వహించాల న్నారు. స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి, గంజాయి వలన కలుగు అనర్ధాల గురించి అవగాహన కలిగించాలని సూచించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు,సిబ్బంది కృషి చేయాలని, అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని సూచించారు. రోడ్ ప్రమాదాల కొరకు స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకి మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనార్ధల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వీరప్రసాద్, ఎస్.ఐ అంజయ్య సిబ్బంది అన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న సిరిసిల్ల కలెక్టర్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ తనిఖీ అనంతరం కలెక్టర్ తన వాహనంలో వెళ్తుండగా ఒక మహిళ పాపతో కలెక్టర్ వాహనానికి అడ్డుగా వచ్చారు. దీంతో కలెక్టర్ వాహనం నుంచి వెంటనే దిగి ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు . తన పాపకు తీవ్రమైన జ్వరం వచ్చిందని అలాగే ఫిట్స్ కూడా ఉందని సహాయం అందించాలని వేడుకోగా, స్పందించిన కలెక్టర్ వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోకి చేర్పించారు అక్కడే కొద్ది సమయం ఉండి వైద్యులతో మాట్లాడి పాపకు మెరుగైన వైద్యం అందించాలని వారికి సూచించారు. పాప జ్వరం, ఫిట్స్ తో బాధపడుతుందని వైద్యులు తెలిపారు. సకాలంలో కలెక్టర్ మానవతా దృక్పథంతో సకాలంలో స్పందించడంతో పాపకు ప్రాణా పాయం తప్పింది.కలెక్టర్ చేసిన సహాయానికి పాప తల్లి కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా శాకాంబరీ ఉత్సవాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** నగునూర్ లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా శుక్రవారం అమ్మవారికి నిమ్మకాయల మాలలను అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# అల్ఫోర్స్‌లో పోషణోత్సవ్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** విద్యార్థులకు బాల్యం దశ నుండే పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని మరియు రోగనిరోధక శక్తిని విధిగా పెంచాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్లో పోషణోత్సవ్ పేరుతో నిర్వహింపబడిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికకరమైన ఆహారాన్ని తీసుకోవడం వలన చాలా ధృడంగా ఉండడమే కాకుండా వివిధ పనులను ఉషారుగా చేపడుతామని చెప్పారు. చాలామంది ఆహారాన్ని చక్కగా తీసుకోకపోవడం వలన వివిధ సమస్యలు తలెత్తుతాయని మరియు కార్యకలాపాలు అసంపూర్తిగా ఉంటాయని చెప్పారు. విద్యార్యులకు రోజు చక్కటి ఆహారాన్ని అందజేయాలని తెలుపుతూ తద్వారా వారు ధృడంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకమైన దినోత్సవాన ఆహారం యొక్క ప్రాముఖ్యతను మరియు స్నేహం యొక్క విశిష్టతను తెలియజేసిన వారు అవుతామని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు సైతం పౌష్టికరమైన ఆహారానికే మొగ్గు చూపాలని సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికై పౌష్టిక ఆహారం చాలా ప్రభావితం చేస్తుందని చెప్పారు. భారతదేశంలో చాలా మంది పౌష్టిక ఆహారంలేమితో తీవ్రంగా బాదపడటమే కాకుండా ఎదుగుదల లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. భారతదేశ ప్రభుత్వం సైతం విద్యార్థుల / పిల్లల పెరుగుదలకై చాలా నిధులును కేటాయించడమే కాకుండా మరియు ప్రతి ఒక్కరు చక్కటి పోషణలతో ముందుకు పయనించాలని చెప్పారు. మన దేశంలో కాకుండా విదేశాల్లో కూడా పోషణ విభాగానికి చాలా లాభాలు ఉన్నాయని వాటి విశిష్టతను పాత్రను తెలియజేయడానికై నేడు పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుల సమక్షంలో యజమాన్యం వారి సౌజన్యంతో ఆలోచింపజేసే విధంగా కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందని చెప్పారు. వేడుకలలో భాగంగా చిన్నారులు వివిధ కూరగాయలు, పండ్ల ఆకారంలో విచ్చేసి ఉత్సవాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపచేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంపై అవగాహన

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్. గన్నేరువరం:** జంగపల్లి ఎస్సీ అంగన్వాడి సెంటర్ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కార్యక్రమం చేశారు హిమగ్లోబిన్ టెస్ట్ చేసుకోవాలని చేసుకోవాలని చెప్పడం జరిగింది మరియు అన్న ప్రసన కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాసిల్దారు. బిక్షపతి,గారు మరియు కార్యదర్శి మరియు గ్రామ వైద్యాధికారి మరియు తల్లులు పిల్లలు ఆశా కార్యకర్త మరియు అంగన్వాడి టీచర్ పాల్గొనడం జరిగింది.

## పాఠశాలలో వన మహోత్సవం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** వనమహోత్సవం సందర్భంగా మండల కేంద్రం బెజ్జంకిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో పలు మొక్కలను నాటినారు. అనంతరం పలువురు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ భూమండలంలోని సమస్త ప్రాణుల జీవనమనుగడ చెట్ల పైననే ఆధారపడి ఉందని, భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలంటే, ఇప్పటినుండే చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. మామూలుగా మొక్కలు నాటితే సరిపోదని వాటిని సంరక్షించుతూ , పెంపకం బాధ్యతలను కూడా తీసుకోవాలని కోరినారు. మానవాళి మనుగడ మొత్తం చెట్లపైనే ఆధారపడి ఉందని, సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారోజు శంకరాచారి, కార్యదర్శి బెజుగాం విశ్వ ప్రసాద్ , లయన్ జానకి రాములు, పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, హుస్నాబాద్:** శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ ను నేటికీ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, గిరిజన సంఘ నాయకులు పలువురు ఆరోపించారు. వారు శుక్రవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో రికార్డులతో నిరసన తెలిపి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ మరియు ఉపాధ్యాయ ఖాళీలను పెంచి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేసినారు. విద్యార్థులు చదువుకోవడానికి సరైన సమయం ఇచ్చి డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు . ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఆలోచించకుంటే నిరుద్యోగులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి ఉద్యమించడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో లంబాడి హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు సత్యం నాయక్, కృష్ణా నాయక్ , భూక్య తిరుపతి నాయక్ , లకావత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని ఆదేశం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్ళు మార్గం రహీంఖాన్ పేట,వెల్జిపూర్,మీదుగా జిల్లా కేంద్రానికి బిటీ రోడ్డు నిర్మాణం కోసం గతంలో జెఎస్ఆర్ కంట్రక్షన్ కంపెనీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరించి అట్టి పనులను నిలుపుదల చేయడం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపెల్లి రాఘవ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఎమ్మెల్యే ఈ విషయంపై జేఎస్ఆర్ కంపెనీ మరియు ఆర్ అండ్ బి డీఈ,ఏఈ తో మాట్లాడి నిలుపుదల చేసిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని వారికి ఆదేశాలు జారీ చేయడం జరిగినది.దీనికి గాను సంబధిత అధికార యంత్రాంగం స్పందించి వారం రోజుల్లో పనులు చేపడుతామని తెలియజేశారు.